నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 115 | పేజీలు: 4 | వెల: 4/- | మంగళవారం 19, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

దూరదృష్టితో సర్వే చేపట్టాం: పొంగులేటి

హైదరాబాద్,నవంబర్18(నమస్తే ఉదయం): ఎంతో దూరదృష్టితో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేను చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. అయితే, గత ప్రభుత్వం సమగ్ర సర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. మంచి ప్రతిపక్షంగా విలువైన సూచనలు ఇస్తే.. స్వీకరిస్తా మన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పనిని కూడా కక్షపూరితంగా చేయడం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలోని నేతలు చేసిన అక్రమాలపై చట్టపరంగానే చర్యలుంటాయని మంత్రి పొంగులేటి తెలిపారు.



నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- ఇదో మైలురాయి కానుందన్న మంత్రులు

వరంగల్,నవంబర్18(నమస్తే ఉదయం): వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన విజయోత్సవ సభకు భారీఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు సంబంధించి మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్ బాబులు దగ్గరుండి పనులు పర్యవేక్షించారు. ఈ సభ కాంగ్రెస్ పాలనలో ఓ మైలురాయి అన్నారు.

మహిళాశక్తి సదస్సుతో సత్తాచాటుతామని అన్నారు. మహిళలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని మంత్రులు అన్నారు. ఇకపోతే ఓరుగల్లుకు మహర్దశ వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర మిగతా.. 2లో

ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

- కాలుష్యాన్ని నివారించేందుకు చర్యలేవి?
- కఠిన చర్యలు అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం
- ఆప్ సర్కార్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ,నవంబర్18(నమస్తే ఉదయం): దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతూ.. గాలి నాణ్యత అధ్వాసంగా మారడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా మండిపడింది. ఢిల్లీ– ఎన్సీఆర్ పరిధిలో కాలుష్యాన్ని నివారించేందుకు కఠిన చర్యలు అమలు చేయడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువ పెరిగిపోతుంటే ఏం చేస్తున్నారని క్వశ్చన్ చేసింది. దేశ రాజధానిలో వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ కామెంట్స్ చేసింది.దీంతో కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక సమావేశం ఏర్పాటు చేసింది. కాసేపట్లో అధికారులతో మంత్రి గోపాల్ రాయ్ భేటీ కానున్నారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ అమలుపై మిగతా.. 2లో

కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

- జనవరిలో పదవుల పండేరం
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి
- కార్యకర్తలకు పిసిసి చీఫ్ మహేశ్ సూచన

సంగారెడ్డి,నవంబర్18(నమస్తే ఉదయం): కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదని పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారని.. తాము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మన ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు.

సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం సందర్భంగా పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మిగతా.. 2లో

మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ముగిసిన ప్రచార హోరు

- జోరుగా ప్రచారం నిర్వహించిన కూటమి నేతలు
- దుమారం రేపిన పత్రికా ప్రకటనలు

న్యూఢిల్లీ,నవంబర్18(నమస్తే ఉదయం):

మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రచార హోరు ముగిసింది. గత కొద్దిరోజులుగా నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. రాత్రి, పగలు తేడా లేకుండా అభ్యర్థులంతా ఓటర్లను దర్శనం చేసుకున్నారు. ఇక ప్రధాని మోడీ దగ్గర నుంచి కేంద్రమంత్రులు వరకు ప్రచారం నిర్వహించారు. అలాగే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, ఇండియా కూటమిలోని ముఖ్యనాయకులంతా ప్రచారం చేపట్టారు. ఇండియా కూటమి–ఎన్డీఏ కూటమి నేతలంతా పోటాపోటీగా ప్రచారాలు నిర్వహించారు. మాటల తూటాలు పేల్చుకున్నారు. సోమవారంతో ప్రచారం ముగిసింది. ఇక పోలింగ్ మిగిలి ఉంది. ఇక చివరి రోజు పేపర్లలో వచ్చిన ప్రకటనలు కాకరేపాయి. కర్ణాటక ప్రభుత్వ పథకాలపై ఎన్డీఏ కూటమి ప్రకటనలు ఇచ్చింది. ఈ ప్రకటనలు చివరి రోజు తీవ్ర దుమారమే రేపాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న గ్యారంటీ పథకాలను మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేసిందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ధ్వంజమెత్తారు. మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నవంబర్ 20న మహారాష్ట్ర, జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే జార్ఖండ్‌లో నవంబర్ 13న తొలి విడత పోలింగ్ ముగిసింది. చివరి విడత బుధవారం జరగనుంది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. ఫస్ట్ ఫేజ్‌లో 43 నియోజకవర్గాల్లో ఓటింగ్ జరిగింది. మిగతా స్థానాలకు బుధవారం జరగనుంది. ఇక మహారాష్ట్రలో ఒకే విడతలో నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం నవంబర్ 23న విడుదల కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి–ఎన్డీఏ కూటమి పోటాపోటీగా తలపడ్డాయి. ఈసారి ప్రజలు ఎవరికి పట్టంకడతారో చూడాలి.

మహారాష్ట్రలో హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం.. చివరి రోజు మరింత వేడెక్కింది. ప్రత్యర్థుల వైఫల్యాలు ఇవేనంటూ అధికార, విపక్షాలు వార్తాపత్రికల్లో ఇచ్చిన ప్రకటనల రూపంలో వార్ కొనసాగింది. ఇదే సమయంలో కర్ణాటక పథకాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనలను సిద్ధరామయ్య ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. విపక్షాల హయాంలో చోటుచేసుకున్న ఘటనలతో మహాయుతి సంకీర్ణ ప్రభుత్వంలో భాగమైన భాజపా వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇచ్చింది. ముంబయి ఉగ్రదాడులు మొదలు కొవిడ్ కిట్ మిగతా.. 2లో

దమ్ముంటే కమిటీ వేయండి

రుణమాఫీపై మోడీకి, సిఎం రేవంత్ సవాల్

- కమిటీని పంపిస్తే మాఫీ వివరాలు అందిస్తాం
- రైతులకు ఇచ్చిన అతిపెద్ద హామీని నెరవేర్చాం
- పేదలు, నిరుద్యోగులకు కేంద్రం చేసిందేమీ లేదు
- 11ఏళ్లలో మోడీకి ఎలాంటి సక్సెస్ లేదు
- పుణేలో విలేకరులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ముంబయి, నవంబర్18(నమస్తే ఉదయం): రాష్ట్రంలో రైతు రుణమాఫీపై దమ్ముంటే కేంద్ర ప్రభుత్వం తరపున ఓ కమిటీ వేసి తెలంగాణకు పంపించాలని ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్రానికి వచ్చేందుకు మీ దగ్గర డబ్బులు లేకపోతే తానే ప్ర త్యేక విమానం ఏర్పాటు చేస్తానని సిఎం రేవంత్ చాలెంజ్ చేశారు. రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వంపై బిజెపి చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్న సిఎం రేవంత్‌రెడ్డి సోమవా రం పుణేలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో తాము రైతులకు రూ.2 లక్ష ల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి చేసి చూపించామన్నారు. 25 రోజుల్లో రూ. 18 వేల కోట్లతో 23 లక్షల మంది రైతులకు రుణవిముక్తి కల్పించామన్నారు. కేం ద్ర కమిటీ రాష్ట్రానికి వస్తే దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇస్తామన్నారు. రా హుల్ గాంధీ, ఖర్గే నేతృత్వంలో రైతులకు ఇచ్చిన అతి పెద్ద గ్యారంటీ రుణమాఫీని అమలు చేశామన్నారు. బిజెపి ప్రభుత్వం రైతులు, పేదలు, నిరుద్యోగుల కోసం ఏమీ చేయలేదని, ఇన్ని వైఫల్యాలు వారి వైపు ఉన్నప్పటికీ ప్రధాని మోడీ తమ గ్యారంటీల గురించి మాట్లాడు తున్నారని ఆయన విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. సన్న రకం వ రిపై ఎంఎస్పీ మీద రూ.500 బోనస్‌ను రైతులకు ఇస్తున్నామన్నారు.

మహారాష్ట్రలో కోవర్ట్ ఆపరేషన్ పాలిటిక్స్

రాజకీయాల్లో నష్టం వచ్చినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ఆరు నూరైనా హామీలన్నీ అమలు చేసి తీరుతామన్నారు. మిగతా.. 2లో

ప్రభుత్వరంగ ఎస్‌బీఐ మరింత విస్తరణ

- త్వరలో 500 బ్రాంచ్‌లు ప్రారంభిస్తాం
- బ్యాంకుల వడ్డీ రేట్లు మరింత సులభం చేస్తాం
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,నవంబర్18(నమస్తే ఉదయం): బ్యాంకుల వడ్డీ రేట్లు మరింత సరసమైన ధరకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా మిగతా.. 2లో

ఇందిరమ్మ రాజ్యమంటే.. ఆడబిడ్డలపై దాడి చేయడమేనా?

- లగిచర్ల వెళ్తున్న బీజేపీ ఎంపీలు డీకే అరుణను, ఈటల రాజేందర్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,(నమస్తే ఉదయం): ప్రజాప్రతినిధులుగా లగిచర్ల వెళుతున్న వారిని అడ్డుకోవడం ప్రభుత్వం పిరికితనానికి, పూర్తి అధికార దుర్వినియోగానికి నిదర్శనం. రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. పేదలకు అన్యాయం చేస్తూ కేసులు నమోదు చేయడం దుర్మార్గం. ఇలాంటి ఘటనలపై వాస్తవాలను తెలుసుకునేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం దురదృష్టకరం.

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన స్థానిక పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డికే అరుణ గారితోపాటు ఈటెల రాజేందర్ గారు, మహేశ్వర్ రెడ్డి గార్లను అడ్డుకొని అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వ అహంకార ధోరణి ని వెల్లడిస్తోంది. పేదల పక్షాన ప్రజాప్రతినిధులు ఉండాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రతినిధులను అరెస్టు చేయించడం.. ప్రజాస్వామ్యంగా ఎన్నుకోబడిన నేతలపై దాడులు చేయించడంగానే భావిస్తున్నాం.

ప్రజా ప్రతినిధులను ఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు పోలీసులు అనుమతించడం లేదంటే.. రాష్ట్ర ప్రభుత్వం తప్పు చేసింది అని పూర్తిగా అర్థమవుతోంది. తప్పుడు కేసులు నమోదు చేసి రాష్ట్ర రైతాంగాన్ని పరోక్షంగా భయభ్రాంతులకు గురిచేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ, నిరంకుశత్వ, నియంతృత్వ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. మిగతా.. 2లో

రాహుల్.. లగచర్లలో రైతులు చనిపోయే వరకు స్పందించరా?

- తెలంగాణలో అదానీ విషయంలో ఎందుకు మాట్లాడటం లేదు?
- మణిపూర్ అంశంపై స్పందించే రాహుల్ గాంధీకి... లగచర్ల బాధితుల అంశం కనిపించటం లేదా?
- ఫార్మా విలేజ్‌లు ఆపేది లేదని చెప్పేందుకు వాడెవడు?
- మీ అల్లుడు పెట్టే ఫార్మా కంపెనీ కోసం మా గిరిజనులు భూములు కోల్పోవాలా?
- గిరిజనులపై రేవంత్ సర్కార్ దమనకాండ రాహుల్ గాంధీకి కనిపించటం లేదా?
- పోలీసులు రేవంత్ రెడ్డికి ప్రైవేట్ సైన్యం
- రాహుల్.. గిరిజనులపై జరిగిన అఘాయిత్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు?
- రేవంత్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటాడని భావిస్తున్నాం. ఉండాలని కోరుకుంటున్నాం
- ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో లగచర్ల బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఢిల్లీ,నవంబర్18(నమస్తే ఉదయం): తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గిరిజన మహిళలపై చేసిన అఘాయిత్యాలను ఢిల్లీ వేదికగా దేశ ప్రజందరికీ తెలిసేలా చేసేందుకే ఇక్కడికి వచ్చాం. రైతులు, బీసీ, దళితులు, గిరిజనుల సంక్షేమం గురించి రాహుల్ గాంధీ పదే పదే ప్రస్తావిస్తారు. ఇవ్వాళ కూడా ఆయన ఇదే అంశంపై మాట్లాడారు. కానీ మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం మిగతా.. 2లో

భూములిస్తే ఎట్ల బతకాలె?

- మగవాళ్లెవరూ ఇప్పుడు ఊర్లో లేరు
- మా భూములు వదిలేయండి
- మా వారిని విడిచిపెట్టండి
- కలెక్టర్‌ను మా పిల్లలు కొంతమంది తెలియక కొట్టారు
- జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయభారతి సాయని వద్ద లగచర్ల గిరిజన మహిళల రోదన

ఢిల్లీ,నవంబర్18(నమస్తే ఉదయం): ఆందోళన, అరెస్టులతో అతలాకుతల మవుతున్న లగచర్ల అలజడి దేశ రాజధాని ఢిల్లీకి చేరింది. పోలీసుల అరెస్టులతో చెల్లాచెదరై రోడ్డున పడ్డ గిరిజన బిడ్డలను.. బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి తీసుకువెళ్లి, జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ విజయభారతి ఎదుట హాజరుపరిచారు. ఆ సందర్భంలో గిరిజన మహిళలు భోరుమన్నారు. భూములిచ్చేస్తే ఎట్లా బతకాలని ప్రశ్నించారు. "మేం భూములివ్వం. మా వాళ్లను విడుదల చేయమని చెప్పండి. మా పిల్లలు తెలియక కలెక్టరును కొట్టారు. మీకాళ్లొక్తం. మమ్మల్ని కాపాడండి" అంటూ రోదించారు. దానికి స్పందించిన విజయభారతి, తాను ఈ అంశంపై చర్యలు తీసు కుంటానని హామీ ఇచ్చారు.

అనంతరం మీడియాతో బాధితులు ఏమన్నారంటే.. మా భూములు ఇచ్చేది లేదంటూ గత 9 నెలలుగా మేము చాలా ధర్నాలు చేస్తున్నాం. మేము ధర్నాలు చేసిన ప్పుడు సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి, కలెక్టర్ సహా ఏ అధికారి రాలేదు. కానీ మొన్న మాత్రం కలెక్టర్ సాధారణ దుస్తుల్లో పోలీసు సెక్యూరిటీ లేకుండా వచ్చారు. దీంతో కొంతమంది పిల్లలు తెలియకుండా దాడి చేశారు. ఆ దాడిని సాకుగా చూపి అర్ధరాత్రి రాత్రి 500 మంది పోలీసులు వచ్చి, కరెంట్ బంద్ చేసి మాపై దౌర్జన్యం చేశారు. కుతిక పిసికి, కళ్లకు బట్టలు ఇష్టానుసారం బూతులు తిడుతూ కొట్టారు. మగవాళ్లందరనీ అరెస్ట్ చేశారు. మిగిలిన మగవాళ్లు ఊరు వదిలి పారిపోయారు.మేము మా భూములు ఇవ్వమని చెబుతున్నా. మా భూములను వదిలేయాలి. మా వారిని వదిలేయండి. మాకు ఉన్న మొత్తం భూమిని తీసుకుంటా మిగతా.. 2లో

ఇందిరమ్మ రాజ్యమంటే.. ఆడబిడ్డలపై దాడి చేయడమేనా?

మొదటి పేజీ తరువాయి..

బాధితులతో మాట్లాడి, ఒప్పించి భూసేకరణ చేయాల్సిన సర్కారు.. గిరిజన బిడ్డలపై పోలీసులతో దమనకాండ సృష్టిస్తోంది. కరెంట్ తీసేసి.. మహిళలు, చిన్నపిల్లలు ఉన్నారని కూడా పోలీసులు అభ్యంతరకర పరిస్థితిలో రాత్రికి రాత్రే అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారు. నాడు కేసీఆర్ సర్కారు.. ఖమ్మంలో రైతుల చేతికి బేడీలు వేస్తే.. ఇప్పుడు రేవంత్ సర్కారు రైతులను జైలులో పెట్టింది. జైలులో ఉన్న రైతులతో బీజేపీ నాయకులు ఇవాళ మాట్లాడారు.

ఇందిరమ్మ రాజ్యమంటే.. ఆడబిడ్డలపై దాడి చేయడమేనా రేవంత్ రెడ్డి? ఇందిరమ్మ రాజ్యమంటే.. పేద గిరిజనుల భూములను అక్రమంగా గుంజుకోవడమేనా..? అరెస్ట్ చేసిన బీజేపీ నాయకులను వెంటనే విడు దల చేయాలి. ప్రజల బాధలను అర్థం చేసుకుని వాటిని పరిష్కరిం చాల్సిన ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తే.. ప్రజలు సరైన బుద్ధి చెబుతారు.

భూములిస్తే ఎట్ల బతకాలె?

(మొదటి పేజీ తరువాయి)

అంటే మేము ఎలా బతకాలి? ఎప్పుడు పోలీసులు వచ్చి ఏం చేస్తారోనని ఇంట్లో ఉండాలంటేనే భయం వేస్తోంది. మా ఇంట్లో ఉన్న మగవాళ్లందరినీ తీసుకెళ్లారు. ఎనిమిది రోజులుగా మా పిల్లలు ఎక్కడున్నారో తెలియదు వారిని కూడా తీసుకెళ్తామని చెబుతున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు మేము చాలా బాగా

బతికాం. గత 9 నెలలుగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాం.మా ప్రాణాలు పోయినా సరే ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వం. రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్తే మమ్మల్ని బెదిరించి పంపించారు.

ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఏమన్నారంటే.. సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్ప డ్డారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారు. 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని రైతులు చెబుతూనే ఉన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవే శంలో కొంతమంది దాడి చేశారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారు.

అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారు. కొట్టారు. బూతులు తిట్టారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారు. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారు. మళ్లీ ఏం చేస్తారోనని భయపడుతున్నారు. తమకు అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుంది. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారు.

రేవంత్ రెడ్డి సోదరుడు బాధితులకు ఉరి శిక్ష పడు తుందని బెదిరిస్తున్నాడు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చాం.జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించాం. ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తాం. న్యాయం జరుగుతుందని భావిస్తున్నాం. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాం.

కొద్ది రోజులుగా బాధితులు ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటాం. మాలోతు కవిత ఏమన్నారంటే.. తాతాలు, తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించింది. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటు న్నాడు. కానీ లగచర్లలో మా తండా వాసులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది.

90 శాతం లంబాడాలు మద్దతు ఇస్తేనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులను ఇబ్బంది పెడుతున్నారు.మా గిరిజనుల భూముల జోలికి రావద్దని మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాం. లగచర్ల బాధితులకు గిరిజన బిడ్డలందరం అండగా ఉంటాం. బాదితుల వెంట బీఆర్ఎస్ ఎంపీ లు కె ఆర్ సురేష్ రెడ్డి ,వద్ది రాజు రవిచంద్ర, డి.దామోదర్ రావు, ఎమ్మెల్యే కోవా లక్ష్మి ,మాజీ ఎమ్మెల్యేలు రవీంద్ర నాయక్ ,హరిప్రియ నాయక్ ,బీ ఆర్ ఎస్ నేత డాక్టర్ ఆర్ .ఎస్ .ప్రవీణ్ కుమార్ పలువురు కొడంగల్ నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ముగిసిన ప్రచార హోరు

(మొదటి పేజీ తరువాయి)

కుంభకోణం వరకు అనేక అంశాలను ప్రస్తావించింది. పాల్గర్‌లో సాధువుల హత్య, రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీబీఐ విచారణ నిలివేసిన ఉద్ధవ్ ఠాక్రే, (జటటరజీల ÷రజీఖీ।సజా) ముంబయి రైలు పేలుళ్లు, అంబానీ ఇంటికి బెదిరింపులు, అవినీతి ఆరోపణలతో పత్రికల్లో ప్రకటన ఇచ్చింది.

ఇదే సమయంలో రాష్ట్రంలో మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతికి సంబంధించి ఎంవీఏ కూడా ప్రకటనలు ఇచ్చింది. హిట్ అండ్ రన్ కేసులు, మహిళలపై నేరాలు, నెరవేర్చని హామీలు, శివాజీ విగ్రహం ఏర్పాటులో అవినీతి, ప్రభుత్వ నియామకాల వంటి విషయాలను పేర్కొంది. మహారాష్ట్ర వ్యతిరేక పాలనకు ముగింపు పలకాలని ఓటర్లకు పిలుపునిచ్చింది. తమ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోన్న

గ్యారంటీ పథకాలకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు జారీ చేస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. ఓట్ల కోసం ఆ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మహాయుతి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈ క్రమంలో మహాయుతి ప్రభుత్వంపై చట్టపరమైన చర్యలను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎన్నికల ప్రచార చివరి రోజు ఆయా పార్టీల అగ్రనేతలు ముమ్మరం ప్రచారం నిర్వహించారు. ముంబయి బాంద్రా-కుర్లా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు మహారాష్ట్ర నుంచి తరలివెళ్లాయని ఆరోపించారు. ఎన్‌సీపీ(ఎస్‌పీ) అధినేత శరద్ పవార్.. పుణె, అహిల్యానగర్‌లో ప్రచారం చేశారు. భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా.. బేలాపుర్, అక్కల్‌కోట్‌లో, నితిన్ గడ్కరీ గోండియాన, నాగ్‌పుర్‌లలో సుడిగాలి పర్యటనలు చేశారు. ఎన్‌సీపీ చీఫ్ అజిత్ పవార్.. బారామతితోపాటు అష్టీ, ఫల్తాన్ ఇందాపుర్‌లలో ప్రచారం చేశారు.

నేడు వరంగల్‌లో విజయోత్సవ సభ

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనకు ముందే నిధుల వరద పారింది. మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణ, భూసేకరణ, విజన్-2041 వరంగల్ నూతన మాస్టర్ ఎలాన్‌ను ఆమోదిస్తూ ఆదివారం సాయంత్రం జీవో జారీ చేశారు. గత మూడేళ్లుగా నిధులు లేక పెండింగ్‌లో ఉన్న వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిపాలన

భవన నిర్మాణానికి రూ.32.50 కోట్లు కేటాయించారు. ఐదు అంతస్తులు, ఆధునిక హంగులతో భవన నిర్మాణం చేపడతారు. ఈనెల 19న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్ నగర పర్యటనపై గ్రేటర్ వరంగల్, కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అప్రమత్తమైంది.

హనుమకొండ బాలసముద్రంలో కాళోజీ కళాక్షేత్రం, హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేటు, ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల సభాస్థలి, కాజీపేట నుంచి హనుమకొండ వరకు ప్రధాన రహదారులకు మరమ్మతులు, పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు ఫాగింగ్ తదితర పనుల పురోగతిని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించారు. సీఎం పర్యటన ముగిసే వరకు అన్ని విభాగాల వింగ్ అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులు నగరంలోనే ఉండాలని, సెలవులు లేవని కమిషనర్ ఆదేశించారు. వరంగల్ త్రినగరాల చుట్టూ ప్రతిపాదించిన ఇన్నర్ రింగురోడ్డు పొడిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఖమ్మం జాతీయ రహదారి నాయుడు పంపు కూడలి నుంచి ఖిలావరంగల్ కోట, స్తంభంపెల్లి శివారు మీదుగా నర్సంపేటరోడ్ జానిపీరీల నుంచి గొర్రెకుంట క్రాస్‌రోడ్, కీర్తినగర్ నుంచి ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ వరకు 8 కి.మీ. ఇన్నర్ రింగురోడ్డును పొడిగించారు. 200 అడుగుల రహదారి పనుల అంచనా వ్యయాన్ని రూ.50 కోట్ల నుంచి రూ.80 కోట్లకు పెంచారు. గతంలో సీఎం హామీల పథకం ద్వారా రూ.50 కోట్లు కేటాయించారు. ప్రస్తుత ప్రభుత్వం రూ.30 కోట్లు కేటాయించింది.

దమ్ముంటే కమిటీ వేయండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోడీకి ఈ 11 ఏళ్లలో ఎలాంటి సక్సెస్ స్టోరీ లేదని, మహారాష్ట్రలో కోవర్ట్ అపరేషన్ పాలిటిక్స్ నడిపారని మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్, అశోక్ చౌహాన్ వారి పార్టీలకు వె న్నుపోటు పొడిచి మోడీకి గులాములుగా మారి ముంబయిని లూటీ చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం వేళ పిఎం మోడీ విదేశీ పర్యటనకు వెళ్లడం ఈ ఎన్నికల్లో బిజెపి ఓటమిని అంగీకరించిందని రేవంత్ విమర్శించారు.

ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ మీటింగ్‌లో ప్రధానంగా చర్చించనున్నారు. మరోవైపు, కాలుష్య నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై పిటిషన్ కొనసాగింది. ఈ రోజు (సోమవారం) ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ లో 481 పాయింట్లు నమోదు అయింది.

ప్రభుత్వరంగ ఎస్‌బీఐ మరింత విస్తరణ

(మొదటి పేజీ తరువాయి)

సీతారామన్ తెలిపారు. 11వ ఎస్‌బీఐ బ్యాంకింగ్ మరియు ఎకనామిక్స్ కాన్క్లేవ్ 2024లో సీతారామన్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా మరో 500 బ్రాంచీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. దీంతో బ్యాంకు బ్రాంచీల సంఖ్య 23 వేలకు చేరుతుం దన్నారు.1921 నుంచి బ్యాంకు ఎలా విస్తరించిందో సీతారామన్ గుర్తుచేశారు. "అప్పట్లో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేసి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 1955లో పార్లమెంట్‌లో చట్టం చేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చారు. 1921లో 250 బ్రాంచీలు ఉండగా.. ఇప్పుడా సంఖ్య 22,500కు పెరిగింది. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి మరో 500 బ్రాంచీలు అందుబాటులోకి రానున్నాయి" అని ఆర్థిక మంత్రి వివరించారు. ప్రస్తుతం ఎస్‌బీఐకి 50 కోట్లకు పైగా కస్టమర్లు ఉన్నారని, దేశంలోని మొత్తం డిపాజిట్లలో ఈ బ్యాంకు వాటా 22.4శాతంగా ఉందని వెల్లడించారు. డిజిటల్ పెట్టుబడులు కూడా విపరీతంగా పెరుగుతున్నా యన్నారు. రోజుకు 20 కోట్ల యూపీఐ లావాదేవీలను బ్యాంకు నిర్వహిస్తోందని తెలిపారు.

కాంగ్రెస్‌లో అంతర్గత స్వేచ్ఛ ఎక్కువే

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని అన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నా యన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి..మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని.. చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని ఎద్దేవా చేశారు.

టిటిడి బోర్డు సంచనలన నిర్ణయం - శ్రీవాణి ట్రస్ట్ రద్దు చేస్తున్నట్లు ప్రకటన

పర్యాటక శాఖ ద్వారా దర్శనం టిక్కెట్లు కూడా రద్దు

ప్రతినెలా మంగళవారం తిరుపతి స్థానికులకు ధర్శనం

తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా నిషేధం

ప్రైవేట్ బ్యాంకుల నుంచి ఖాతాల ఉపసంహరణ

టిటిడిలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగుల సరెండర్

ప్రసాదాల్లో నెయ్యి నాణ్యత పర్యవేక్షణకు కమిటీ

వివరాలు వెల్లడించిన టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడి

తిరుమల,నవంబర్18: టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీ చేసింది. పర్యాటకం ద్వారా దర్శన టికెట్లను కేటాయించే పద్ధతిని కూడా పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకించింది. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లోనే దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది. సర్వదర్శనానికి వచ్చే భక్తులకు 2 నుంచి 3 గంటల్లోగా దర్శన భాగ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తితిదే నిర్ణయించింది. తితిదేలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి అప్పగించనుంది. ఈ మేరకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టు రద్దు చేయాలని నిర్ణయించారు. సమావేశం వివరాలను బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. శ్రీనివాస సేతు పైవంతెన కు గరుడ వారధిగా నామకరణం చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. తిరుమల డంపింగ్ యార్డు లోని చెత్తను 3 నెలల్లో తొలగిస్తామి అన్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు తీసుకుం టామని కూడా తెలిపారు. ప్రైవేటు బ్యాంకుల్లో నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదలాయిస్తామని, శారదా పీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని ఛైర్మన్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. తిరుపతి ప్రజలకు ప్రతినెల మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తాం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిం చినట్లు వెల్లడించారు. టీటీడీలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వీఆర్ఎస్ లేదా ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు ప్రకటన జారీ చేశారు.తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో క్లియర్ చేయాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీనివాససేతు పేరుని గరుడ వారధిగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. అలిపిరిలో దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించినట్లు బి.ఆర్. నాయుడు వెల్లడించారు.

రాహుల్.. లగచర్లలో రైతులు చనిపోయే వరకు స్పందించరా?

మొదటి పేజీ తరువాయి..

కొడంగల్‌లో గిరిజన మహిళలు ఏ విధంగా ఆవేదన చెందుతున్నారో వాళ్ల మాటల్లోనే విను.

50, 60 ఏళ్లుగా ఇదే భూమిపై ఆధారపడి బతుకున్నాం. మేము ప్రాణం పోయినా భూములు ఇవ్వమని వాళ్లు చెబుతున్నారు. అర్ధరాత్రి వచ్చి పోలీసులు ఏ విధంగా అరెస్ట్ చేస్తూ లైంగిక దాడులు, శారీరకంగా ఎలా హింసించారన్నది వాళ్లు వివరంగా చెబుతున్నారు. కొడంగల్‌లో ఓటు వేసి నిన్ను ముఖ్యమంత్రి చేసినందుకు, మమ్మల్ని అర్ధరాత్రి కరెంట్ తీసేసి అరెస్ట్ చేస్తావా అని ప్రశ్నిస్తున్నారు.

మా ఇంట్లో మగవాళ్లను, పిల్లలను అరెస్ట్ చేశారని బాధపడుతున్నారు. అదే విధంగా కొంతమంది మా పిల్లలు 8 రోజులుగా ఎక్కడున్నారో తెలియటం లేదని చెబుతున్నారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తాగి వచ్చి తమను ఇష్టానుసారంగా తిట్టారని చెబుతున్నారు. 9 నెలల గర్భిణీ అయిన జ్యోతి అనే మహిళ భర్తను దారుణంగా కొట్టి అరెస్ట్ చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన అఘాయిత్యాలను మానవహక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్ ను కలిసి న్యాయం చేయాలని వారంతా విజ్ఞప్తి చేశారు.

భూములు ఇవ్వకుంటే మీరు ఏ విధంగా భూములు ఇవ్వారో చూస్తామంటూ బెదిరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. మీ అల్లుడి కోసం పెట్టే ఫార్మా కంపెనీ కోసం మా గిరిజనులు భూములు కోల్పోవాలా అని అమాయక గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు తాగి వచ్చి ఆడపిల్లలపై అసభ్యంగా ప్రవర్తించారు. ఆడపిల్లలను కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని అడుగుతున్నారు.

రైతులను కొట్టిన, మహిళలపై అసభ్యంగా ప్రవర్తిం చిన పోలీసులపై చర్యలు తీసుకోవాలంటూ ఆవేదనతో కోరుతున్నారు. చావడానికైనా సిద్ధంగా ఉన్నాం...కానీ భూములు ఇవ్వమని చెబుతున్నారు. ముఖ్యమంత్రి సోదరుడు ఏ విధంగా బెదిరింపులకు పాల్పడుతున్నాడో కూడా వివరంగా చెబుతున్నారు.

తెలంగాణలో గిరిజనులపై రేవంత్ సర్కార్ దమనకాండ రాహుల్ గాంధీకి కనిపించటం లేదా? పేద, గిరిజన రైతుల భూములను రేవంత్ రెడ్డి అక్రమంగా గుంజుకుంటున్నాడు. మణిపూర్ లో హింస, యూపీ హాస్పిటల్ లో చిన్న పిల్లల మృతి, ముంబైలో ధారావి ప్రజల బాధను మీడియా ప్రజలకు చూపిస్తోంది. కానీ తెలంగాణలో గిరిజనులపై అంతకంటే ఏమాత్రం తక్కువ కాకుండా అరాచకాలు జరుగుతున్నాయి.

కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎంతో పురోగతి సాధించిన తెలంగాణలో ఇవ్వాళ అరాచకం నడుస్తోంది. ముఖ్య మంత్రి సోదరుడు రైతులను బెదిరిస్తూ, చేస్తున్న అరాచకాలపై ఇప్పటికీ ఒక్క కేసు కూడా పెట్టలేదు. రేవంత్ రెడ్డి సోదరుడు వార్డు మెంబర్ కూడా కాదు. కానీ ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి కలెక్టర్ వచ్చి ఆయనకు స్వాగతం పలుకుతాడు.

పోలీసులు రేవంత్ రెడ్డికి ప్రైవేట్ సైన్యంగా వ్యవహరిస్తున్నారు. మణిపూర్ గురించి మాట్లాడే రాహుల్ గాంధీ ని అడుగుతున్నాం. తెలంగాణలో గిరిజనులపై జరిగిన అఘాయిత్యాలపై ఎందుకు మాట్లాడటం లేదు. తెలంగాణలో చిన్న పిల్లలు పిలిచినా వస్తా అని చెప్పిన రాహుల్ గాంధీ కి, ఎందుకు ఇవ్వాళ గిరిజన మహిళ అక్రందనాలు వినిపించటం లేదు?

మీరు బిజీగా ఉంటే మీరు ఎక్కడ ఉంటే అక్కడి వచ్చి కలుస్తామని బాధితులు చెబుతున్నారు. వారికి సమయం ఇవ్వండి. గిరిజన మహిళలపై పోలీసుల అఘాయిత్యాలు, రైతులపై దమనకాండ, భూముల లాక్కోవడం గురించి మాట్లాడటం రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదు? గిరిజనులపై పోలీసుల దమనకాండ సంఘటనపై రాహుల్ గాంధీ, మోడీ ఎందుకు స్పందించటం లేదు?

దేశంలో తెలంగాణ అనే రాష్ట్రం ఉంది. ఇక్కడ జరిగే ఆకృత్యాలపై స్పందించాలనే విషయాన్ని ప్రధాని మరిచిపోయారా? ఎందుకు ఇప్పటి వరకు స్పందించటం లేదు. అంటే లగచర్ల లో రైతులు చనిపోయే వరకు స్పందించరా? మణిపూర్ లో జరిగిన సంఘటనల కన్నా ఇది ఏమాత్రం తక్కువ కాదు. జాతీయ మీడియా కూడా తెలంగాణలో జరుగుతున్న అరాచకాలు, దమన కాండను చూపించాలి.

రాజ్యాంగ పరిరక్షణ అంటూ రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని మాటలు చేపట్టం కాదు.మీ ముఖ్యమంత్రి అరాచకాలను ఆపు. రాహుల్ గాంధీ చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. ఆయనలో మరొక మనిషి ఉన్నట్టున్నాడు. చెప్పేదొకటి...చేసేదొకటి. రాహుల్ గాంధీ మాటలు చాలా చెబుతాడు. కానీ చేసేదేమీటో మొత్తం దేశం చూస్తోంది. భూమి ఇచ్చే రైతులకు అన్యాయం జరగవద్దని మీరే భూ సేకరణ చట్టం తెచ్చారు. కానీ తెలంగాణలో గిరిజనుల భూముల విలువ రూ. 60 లక్షలు. రూ. 8 లక్షలు కూడా ఇవ్వటం లేదు.

మీరు అదానీ చాలా మాట్లాడతారు. కానీ తెలంగాణలో అదానీ విషయంలో ఎందుకు మాట్లాడటం లేదు? మణిపూర్ అంశం పై స్పందించే రాహుల్ గాంధీకి...లగచర్ల బాధితుల అంశం కనిపించటం లేదా? ఈ అంశంపై కచ్చితంగా ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, ఖర్గే కూడా స్పందించాలే. ఈ అంశంపై పార్లమెంట్ లో బీజేపీ, కాంగ్రెస్ నేతలు మాట్లాడాలి.

రాజ్యసభలో కచ్చితంగా మేము ఈ అంశాన్ని ప్రస్తావిస్తాం. రాహుల్‌గాంధీ పేదల తలరాత మారుస్తా మంటూ పెద్ద పెద్ద నినాదాలు ఇస్తారు. కానీ అదానీ, రేవంత్ రెడ్డి, మీ పార్టీ తలరాత మార్చుకునేందుకు మాత్రమే ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలో బీసీలు, గిరిజనులు, దళితులు పోరాటం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇన్నాళ్లు జార?ండ్, మహారాష్ట్ర ఎన్నికల్లో బిజీగా ఉన్నారు అర్థం చేసుకుంటాం. కానీ ఇప్పుడైనా మీ ముఖ్యమంత్రి అరాచకాలను ఆపాలని పిలిచి హెచ్చరించండి.

భూములు ఇవ్వమని రైతులు చెబితే ఇంత జులుం చేస్తారా? దీనిపై రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించటం లేదు? తెలంగాణలో బీజేపీ నాయకులు ఏం చేస్తున్నారో అర్థం కావటం లేదు. కాంగ్రెస్ కు తెలంగాణ ఏటీఎంగా మారిందని ప్రధాని మోడీ అంటారు. కానీ ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు? తెలంగాణలో గరీబులు, పేదల పక్షాన బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదు?

గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్ప డుతుంటే బీజేపీ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారు? కాంగ్రెస్ ఆకృత్యాలపై ప్రతిపక్షాలుగా బీఆర్ఎస్, బీజేపీ మాట్లాడాల్సి ఉంది. కానీ బీజేపీ అసలు ప్రజల సమస్యలపై మాట్లాడటం లేదు. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచే గిరిజనుల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోంది.

ఫార్మా విలేజ్ కోసం భూములు ఇవ్వాలంటూ రైతులకు గతంలోనే నోటీసులు ఇచ్చారు. రైతులు మాత్రం మేము భూములు ఇవ్వమని చెప్పారు. ఎవరైతే భూములు ఇవ్వమంటారో వారిని అరెస్ట్ చేస్తూ అక్రమ కేసులు పెడ తారా? లైంగిక వేధింపులకు పాల్పడుతారా ప్రజాస్వామ్యం లో ఇదే విధంగా వ్యవహరిస్తారా? ఇదేనా రాహుల్ గాంధీ చెప్పే ప్రజాస్వామ్యం? 9 నెలలుగా మేము భూములు ఇవ్వమని రైతులు పోరాటం చేస్తుంటే, ముఖ్యమంత్రి సహా ఎవరూ వారికి సమయం ఇవ్వలేదు.

9 నెలల తర్వాత కలెక్టర్ వస్తే ఆయనకు భూములు ఇవ్వమని నిరసన తెలిపితే వారిని అరెస్ట్ చేశారు. దాదాపు 30 మంది రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. సంగా రెడ్డి జైల్లో మేము వెళ్లి వారిని చూశాం. నడవలేక పోతున్నారు. కొట్టామని జడ్జి ముందు చెబితే మళ్లీ కొట్టి కుటుంబ సభ్యులపై కేసులు పెడతామని వాళ్లను బెదిరించారంట. అందుకే ఈ అఘాయిత్యాలను మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు.

కమిషన్ ద్వారా న్యాయం జరుగుతుందని నమ్మక ముంది. దేశంలోని అతి పెద్ద సంస్థలకు ఫిర్యాదు చేశాం. అఘాయిత్యాలకు పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారని నమ్మకం ఉంది. కేంద్రానికి కూడా మనసుంటే ఈ విషయంలో వెంటనే విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

ఇప్పటికైనా రాహుల్ గాంధీ స్పందించి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి అక్రమంగా అరెస్ట్ చేసిన రైతులను విడుదల చేయమని చెబు

జలమండలి ఎండి అశోక్ రెడ్డికి చర్లపల్లి డివిజన్‌లో మంచినీటి సమస్యను వివరిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

చర్లపల్లి డివిజన్‌లో మంచినీటి సమస్య పరిష్కరించండి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి, నవంబర్ 18(నమస్తే ఉదయం): చర్లపల్లి డివిజన్ పరిధిలో మంచినీటి సమస్య పరిష్కరించాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసి కోరారు. సోమవారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో చర్లపల్లి డివిజన్ లో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలసి కోరారు. అందుకు జలమండలి ఎండి అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించి చర్లపల్లి డివిజన్‌లో అపరస్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ని కలసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు నేమురి మహేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

మొయినాబాద్, నవంబర్ 18(నమస్తే ఉదయం): మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పదవ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఉపాధ్యాయులు కే. నరసింహులు, ఏ. సత్యమాధవి, జి.చంద్రశేఖర్, ఎల్. వెంకట్ రెడ్డి,

మొయినాబాద్ కేతిరెడ్డి పల్లెలో జెడ్ పి హెచ్ ఎస్‌లో స్వయం పరిపాలన లోపాత్ర పోషించిన విద్యార్థులు

సిహెచ్. మంజుల , బి.రాజయ్య , టి. దిలీప్‌ల సలహాల సూచనలు మేరకు పదవ తరగతి విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన కే.పూజిత, విద్యాశాఖ మంత్రిగా ముబిన్, కలెక్టర్ ఎస్ పూజ, డీఈవోగా నందిత, మండల విద్యాధికారిగా ఏ వర్షిత, ఇతర సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులుగా వ్యవహరించి స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.

ఘనంగా దూడల వెంకటేష్ పుట్టినరోజు వేడుకలు

శంషాబాద్, నవంబర్ 18(నమస్తే ఉదయం): నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్యన ఆయన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా

దూడల వెంకటేష్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

కార్యకర్తలు టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. నాల్గవ వార్డు కౌన్సిలర్ జహంగీర్ ఖాన్ శాలువా పూలమాలలతో సన్మానించారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలను మహేందర్ రెడ్డి. కౌన్సిలర్లు దేవరంపల్లి పుష్పలత బుచ్చిరెడ్డి. పగుడాల లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ . మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మంచర్ల మమత శ్రీనివాస్.పార్టీ నాయకులు. ఇర్ఫాన్ ఖాన్. కర్ణం జ్ఞానేశ్వర్ యాదవ్. సిద్ధాంతి కృష్ణ ముదిరాజ్. జీ వై ప్రభాకర్. చలివేంద్రి వెంకట్ రెడ్డి. చిన్నగండు రాజేందర్. బాసిత్. షాకీర్. దేవులపల్లి విటల్ గౌడ్. సంతోష్ గౌడ్. తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎన్నారై, సెల్ఫ్ ఫైనాన్సు కోటాలో పశు వైద్య విద్య (B.V.Sc&A.H)లో సీట్ల లభ్యత

రాజేంద్రనగర్, నవంబర్18(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్‌లోని పీవీ నరసింహ రావు పశువైద్య విశ్వవిద్యాలయ పరిధిలోనీ రాజేంద్రనగర్, కోరుట్ల పశువైద్య కళాశాలలో పశు వైద్య విద్య (B.V.Sc&A.H) లో ఎన్నారై, సెల్ఫ్ ఫైనాన్సు కోటా క్రింద 7 సీట్లు కలవని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర ఒక ప్రకటన లో తెలిపారు. రాజేంద్రనగర్ కళశాలలో 1 ఎన్నారై, 1 సెల్ఫ్ ఫైనాన్సు సీట్లు,

కోరుట్ల కళాశాలలో 3 ఎన్నారై, 2 సెల్ఫ్ ఫైనాన్సు సీట్లు కలవని తెలిపారు. పశు వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులకు భారత దేశంలో లోనే కాకుండా విదేశాల లో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ప్రవేశ అర్హత, రుసుము తదితర వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ http://tsvu.nic.inలో తెలుసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు రాజేంద్రనగర్ లో గల విశ్వవిద్యాలయ పరిపాలన భవనానికి, దరఖాస్తు ఫారం,, దరఖాస్తు రుసుము ధృవీకరణ సెర్టిఫిక్సు, కళాశాల ఫీజు డిమాండ్ డ్రాఫ్ట్‌తో ఈనెల 25 తేదీన నేరుగా హాజరు కావాలని ఆయన సూచించారు.

పరీక్ష కేంద్రానికి వెళ్లే ముందు అభ్యర్థిని తనిఖీ చేస్తున్న పోలీసులు

పరీక్ష రాయటానికి వెళ్తున్న మహిళ అభ్యర్థి

ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18(నమస్తే ఉదయం): రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్ – 3 పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి.

సోమవారం జిల్లా వ్యాప్తంగా 25 పరీక్ష కేంద్రాలలో మొత్తం 8,750 మంది అభ్యర్థులకు గాను, 4,756 మంది అభ్యర్థులు హాజరు కాగా, 3,814 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారని జిల్లా అధికారుకు వివరించారు.

సగటున 55.49 శాతం హాజరు నమోదయ్యిందని జిల్లా అధికారులు అన్నారు.

మహిళా అభ్యర్థిని తనిఖీ చేస్తున్న పోలీసులు

కుస్తీ పోటీలలో విజేతలు, పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

ఆర్భాటంగా ముగిసిన దంగల్

టైటిల్ విజేతగా సుస్మిత్ పైల్వాన్

రాజేంద్రనగర్, నవంబరు 18(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్‌పరిధిలోని అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ మైదానం కేంద్రంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కేసరి కుస్తీ పోటీలు ఆదివారం అట్టహాసంగా ముగిసాయి. ఈ ఆరవ కుస్తీ పోటీలలో టైటిల్ బహుమతిని సుస్మిత్ పహిల్వాన్ కైవసం చేసుకున్నారు. రెండవ విజేతగా సాకేత్ పహెల్వాన్, మూడవ బహుమతి మహేందర్ విజేతలుగా నిలిచారు. బాలకేసరి విజేతగా సాయి దర్శన్ యాదవ్, మూడవ బహుమతి గౌరవ్ గెలుపొందారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకటరామిరెడ్డిలు విజేతలకు బహు మతులు ప్రధానం చేశారు. కార్తీక ఉమెన్ కేసరి విజేతగా నిలిచారు. ఈ కుస్తీ పోటీల కమిటీ చైర్మన్ బిజెపి చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ నారగూడం మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొరిగే రాజు పైల్వాన్‌లో అధ్యక్షతన కమిటీ సభ్యులు, విజయ్ రౌత్, రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ అధ్యక్షులు యాదయ్య ముదిరాజ్,సంతోష్ పైల్వాన్,బోట్రాజ్ పైల్వాన్, అభిమన్యు పైల్వాన్, సీనియర్ జర్నలిస్ట్ మేడం మధుసూదన్ ,ఆ పార్టీ సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, సల్లింగ్ రమేష్, ఎస్.జయానంద్ రెడ్డి,భాస్కర్ గౌడ్, కొలన్ జైపాల్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సంఘటన స్థలంలో పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాస్, ఇన్ స్పెక్టర్ నరేందర్, పేలుడులో తీవ్ర గాయాల పాలైన వ్యక్తి

ఆలయం పక్కన భారీ శబ్దంతో పేలుడు..

పూజారికి తీవ్ర గాయాలు..

పేలుడుకు గల కారణాలు వెతుకుతున్న పోలీసులు..

లక్ష్మీగూడలో ఘటన..

రాజేంద్రనగర్,నవంబర్ 18(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీగూడలో పేలుడు ఘటన కలకలం రేపింది.మైలార్ దేవ్ పల్లి శ్రీ శ్రీ యాదేమాత మందిరం వద్ద పిచ్చి మొక్కలు,గడ్డి తోలగించే క్రమంలో భారీ శబ్దంతో పేలుడు సంభవించిన సంఘటన సోమవారం మైలార్ దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ ఘటనతో షాక్ తిన్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.

ఏసీపి శ్రీనివాస్,సీఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రామాంతపూర్ ప్రాంతానికి చెందిన సుగుణరామ్ (55) గత పది సంవత్సరాలుగా లక్ష్మీగూడ (మార్వాడి సమాజ్) రాజస్థాన్ ప్రజాప్రతి శ్రీ శ్రీ యాదేమాత మందిరంలో పూజారిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. సోమవారం ఉదయం పూజ కార్యక్రమాల అనంతరం కాళిగా ఉన్న సమయంలో దేవాలయం ప్రధాన రహదారి ఫుట్ పాత్ పై పిచ్చి మొక్కలు,గడ్డి ఎపుగా పెరగడంతో వాటి తొలగించడానికి పారతో చదును చేసే క్రమంలో ఒక్కసారిగా అక్కడ ఉన్న పేలుడు పదార్థం భారీ శబ్దంతో పేలింది.ఈ క్రమంలో ఆ పూజారికి కళ్ళకు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు శబ్దానికి చుట్టుప్రక్కల వారు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.గాయాలతో రోడ్డుపై పడిఉన్న పూజారిని స్థానికులు లేపి కూర్చోబెట్టారు.

పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలనికి చేరుకున్న రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్,సీఐ నరేందర్ గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని ఓ ప్రై వేట్ ఆసుపత్రికి తరలించారు.క్లూస్ టీమ్ ను రంగంలోకి దింపి పేలుడుకు గల కారణాలు తెలుసుకునే పనిలో పడ్డారు.ఈ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కోటిలింగేశ్వర ఆలయంలో ప్రారంభమైన పంచలోహ విగ్రహాల ప్రతిష్టాపన

కొత్తకోట, నవంబర్ 18(నమస్తే ఉదయం): వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము లో నూతనంగా నిర్మించిన ధ్యానమందిరంలో కోటిలింగాల ప్రతిష్టలో బాగంగా నవరత్నాలంకృత పంచలోహ శివలింగం, పాదరస శివలింగంతో పాటు పంచలోహ గణపతి, దక్షిణామూర్తి, స్వర్ణాకార్షణభైరవమూర్తి, నందీశ్వరుని విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు సోమవారం వేదమూర్తుల వేదమంత్రాలతో భక్తజనుల మధ్య ప్రారంభమైంది. మొదట ఆలయ ధర్మకర్త రుమాళ్ళమహేశ్వర్, ఆలయప్రధానకార్యదర్శి రుమాళ్ళశేఖర్, ఆలయ కోశాధికారి రుమాళ్ళవిశ్వనాథ్ ల ఆలయ నిర్వాహకులు రుమాళ్ళజగధీశ్వర్, ఆదోని వీరశైవ ఆగమ పాఠశాల అధ్యాపకులు జగదీశ్వర్ స్వామి, ఆలయ అర్చకులు జగదీష్ స్వామి అనిల్ స్వామి లు జ్యోతి ప్రజ్వలన చేసి మండపారాధన, గణపతి గౌరి పూజలు, స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహ అష్టదిక్పాలకుల ఆవాహనం, శివుడు నంది గణపతి కలశ ప్రాణప్రతిష్ట చేసి పూజలు ప్రారంభించారు. అనంతరం

హోమానికి అగ్ని ప్రతిష్టాపన జరిపారు.

బుధవారం ఉదయం 10 గంటల నుండి రుద్రహోమంతో పాటు సర్వదేవతా మూర్తుల హోమాలు జరుగును. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ వుంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

20వ తేదీ ఉదయం 9 గంటల నుండి కర్ణాటక రాష్ట్ర రాయ

చూరు జిల్లా గబ్బురు మఠాధీశ్వరులు, నేరేడుగం మఠాధీశ్వరుల ఆధ్వర్యంలో విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగును. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ వుంటుంది.

ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఒకే కాన్పులో ముగ్గురు సంతానం

ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం

అనంత హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ అశ్విని పర్యవేక్షణలో జాగ్రత్తలు తీసుకున్న గర్భిణి

ఆరోగ్యంగా ముగ్గురు శిశువులు: డాక్టర్ అశ్విని

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18(నమస్తే ఉదయం): జిల్లా కేంద్రంలో ఒకే కాన్పులో ఓ గర్భిణి ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది. వివరాలకు వెళ్లితే.... గద్వాల పట్టణం వడ్డేవీదికి చెందిన జయశ్రీ, నరేష్‌లకు 2020లో వివాహం అయింది. 2022 మొదటి కాన్పులో ఆమె ఒక పాపకు జన్మించింది. రెండోసారి గర్భం దాల్చాక వైద్య పరీక్షల్లో మూడు గర్భస్థ పిండాలు ఉన్నట్లు అనంత హాస్పిటల్ గైనకాలజీ డాక్టర్ అశ్విని చెప్పడంతో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వచ్చారు. ఆమెకు పురుటి నొప్పులు రావడంతో సోమవారం గద్వాల పట్టణంలోని అనంత ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. సోమవారం ఆమెకు సిజేరియన్ ద్వారా కాన్పు చేశారు. ప్రసవంలో ఒక ఆడ, ఇద్దరు మగశిశువులు జన్మించారు.

తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు గైనకాలజి డాక్టర్ అశ్విని తెలిపారు. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండటంతో.. అనంత హాస్పిటల్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు. గైనకాలజి డాక్టర్ అశ్విని మాట్లాడుతూ..హాస్పిటల్‌లో మొదటి సారి ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించడం.. తల్లీబిడ్డలు క్షేమంగా ఉండటం సంతోష కరమన్నారు. కాన్పుకు సంబంధించి శస్త్ర చికిత్సలో సహకరించిన డాక్టర్ వినిషారెడ్డి, డాక్టర్ బిందు సాగర్ లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్/బండ్లగూడ/షాపూర్ , నవంబర్ 18(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలోని గ్రే హ్యాండ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమ్మత్తా నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్ ఐ ఆర్ డి, గ్రే హ్యాండ్స్, మాణిక్యమ్మ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, తహసిల్దార్ కార్యాలయం, ఈ సేవ, రిజిస్ట్రేషన్ ఆఫీస్ పరిసర ప్రాంతాలు, బుద్వేల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు టీచర్స్ కాలనీ, డేవిడ్ ట్రాన్స్ఫార్మర్, మెథడిస్ట్ చర్చ్, ఇందిరా నగర్, యాదవ బస్తీ ప్రాంతాలు, ఎన్ఐఆర్ డి విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు గ్రే హాండ్స్, ఎన్ఐఆర్డీ, ఆర్ టి పి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

శివరాంపల్లిలో...

శివరాంపల్లి భవాని కాలనీ ప్రావిడెంట్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం మంగళవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆదర్శనగర్, మంజుభార్, ఆరంఘర్ పిస్తా హౌస్, కింగ్స్ సరెన్య, లక్ష్మీనారాయణ విల్లాస్, మెట్రో కన్వెన్షన్ ప్రాంతాలు, భవాని కాలనీ ప్రేమావతి పేట పిల్లర్ నంబర్ 285 ప్రాంతాలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుం దని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ తెలిపారు.

షాపూర్ సెక్షన్‌లో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు షాపూర్, గండిగూడ, ఘాన్సీ మియా గూడ, మదనపల్లి, అలీ కాల్ తాండ, గండిగూడ, ఆటోనగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

హిమాయత్ సాగర్ సెక్షన్‌లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పీరం చెరువు విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరమత్తుల నిమిత్తం స్నేహిత హిల్స్ ఫేస్-1,2, రాయల్ ఓక్ ఫర్నిచర్, ఇండియన్ పబ్లిక్ స్కూల్, స్టోన్ ఏజ్ అపార్ట్మెంట్, బ్రోడ్ వే హోటల్ ప్రాంతాలలో మంగళవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో పావని పటేల్, రఘురాం నగర్ కాలనీ, రాధానగర్, నర్సారెడ్డి కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించారని ఆయన కోరారు.

భక్తి శ్రద్ధలతో భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 18 (నమస్తే ఉదయం): భక్త కనకదాసు జయంతి సందర్భంగా సోమవారం ధరూర్ , ఓబులోనిపల్లి, నెట్టెంపాడు, కె.టి.దొడ్డి మండలంలోని సుల్తాన్ పురం, చింతలకుంట, గట్టు మండలంలోని రాయపురం, ఆరగిద్ధ, మల్దకల్ మండలం ఉలిగేపల్లి, గద్వాల జిల్లా కేంద్రంలో భక్త కనకదాసు జయంతి ఉత్సవాలు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా కనకదాసు చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ...భక్త కనకదాసు గొప్ప భక్తుడు, తత్వవేత్త, అనేక సంకీర్తనలు రాసిన మహా మేధావి, తన భక్తితో సైతం శ్రీకృష్ణుని ప్రత్యక్షం చేయించుకున్న కవి, నేను అనే అహాన్ని వదిలి మనము అనే సమానత్వంతో ముందుకు సాగాలని చెప్పినటువంటి మహానీయుడని ఆయన సేవలను కొనియాడారు. తన



సంకీర్తనల ద్వారా శ్రీకృష్ణున్ని మెప్పించిన మహా భక్తుడని, కర్నాటకలోని ఉడిపి గ్రామంలో భక్త కనకదాసు భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడు వెనుక నుండి తిరిగి దర్శనం ఇచ్చారని ఆయన మాట్లాడారు. భక్త కనకదాసు మార్గాన ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని భక్త కనకదాసు జయంతి సందర్భంగా జోగులాంబ గద్వాల గద్వాల జిల్లా ప్రజలకు, కులస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు,గట్టు, మల్దకల్, ధరూర్ మండలాల అధ్యక్షులు బలరాం నాయుడు, విష్ణు, నెట్టెంపాడు గోవిందు,మండల ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు,ప్రేమ్ రాజ్, వీరితో పాటు గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, కె.టి. దొడ్డి మండల నాయకులు విజయ్,భీమన్ గౌడ్, జ్ఞానేశ్వర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం ఖాయం : వడ్డే చంద్రయ్య

శంషాబాద్,నవంబర్ 18(నమస్తే ఉదయం): బుధవారం జరగనున్న మహారాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కూటమి ఘన విజయం సాధించబోతుందని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి. ముచ్చింతల మాజీ సర్పంచ్ వడ్డే చంద్రయ్య బీమా వ్యక్తం చేశారు.

భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మహా వికాస్ ఇతి కూటమిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించబోతున్నానని అన్నారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ఆర్థిక అభివృద్ధి ప్రజలు గమనిస్తున్నారని చంద్రయ్య పేర్కొన్నారు.

బిజెపికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు గగోలు పెట్టినప్పటికీ హర్యానాలో మాదిరిగా మహారాష్ట్రలో కూడా బిజెపి కూటమి ఊహించని విధంగా భారీ మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నదని అన్నారు. విజ్ఞులైన మహారాష్ట్ర ప్రజలు బిజెపి ని గెలిపించి మహారాష్ట్రలో సరికొత్త చరిత్రను



లిఖించబోతున్నారని చంద్రయ్య ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలోని 288 సీట్లకు గాను 200 సీట్లతో బిజెపి కూటమి అధికారంలోకి రాబోతున్నదని జోష్యం చెప్పారు.

నూతన వధూవరులు సాత్విక్ రెడ్డి, శ్రేయలను ఆశీర్వదిస్తున్న సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి దంపతులు

ఘనంగా సాత్విక్ రెడ్డి, శ్రేయల వివాహం

నూతన వధువువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ పారిజాతం దంపతులు

హైదరాబాద్, నవంబర్ 18(నమస్తే ఉదయం): అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి మేనల్లుడు కర్నూల్‌కు చెందిన డాక్టర్ వంగాల లత రంగా రెడ్డి దంపతుల కుమారుడు సాత్విక్ రెడ్డి, శ్రేయల వివాహం హైదరాబాద్ నగర శివారు షామీర్ పేట్ లోని లియోనియా రిసార్ట్స్‌లో ఘనంగా జరిగింది. సాత్విక్ రెడ్డి, శ్రేయల వివాహ వేడుకల్లో పలువురు ప్రముఖులు, నాయకులు, కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రావుల రవీంద్రనాథ్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కొడంగల్ ఇంచార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డి దంపతులు, మాజీ డిసిసిబి డైరెక్టర్ రావుల సురేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ ధనరాజు రెడ్డి, డాక్టర్ ఇందిరా రెడ్డి,హరిత, అర్చన, డాక్టర్ గాయత్రి రిషికేశ్ రెడ్డి, కిరణ్ రెడ్డి, డాక్టర్ హరిన్ రెడ్డి, మాజీ కో-ఆపరేటివ్ సభ్యులు మూలమల్ల చక్ర గిరి వర్ధన్ రెడ్డి,రజనీకాంత్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు జయంతి శివకేశవరెడ్డి, ప్రశాంతి, అనూష రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన వధువు వరులతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ పారిజాతం దంపతులు

మల్లన్న సాగర్‌కు కాళేశ్వరం నీళ్ళే కదా వచ్చేది?

- మూసీకి నీళ్లు తెస్తానంటున్న రేవంత్ కాళేశ్వరం నీళ్ళే కదా తెచ్చేది?
- కేసీఆర్ తీసుకున్న రకరకాల రైతాంగ అనుకూల విధానాలు సాగు విస్తీర్ణం పెరగడానికి కారణం
- మేడిగడ్డ బ్యారేజి ఇంత వర్షాకాలం లోనూ నిలబడ్డది
- కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు ..తమకు ఏనాడైనా నీళ్లు వస్తాయనే ధైర్యంతో రైతులు వ్యవసాయం పెంచారు
- 24 గంటల కరెంటు ? కేసీఆర్ ఇచ్చారు కనుకే ధాన్యం దిగుబడి పెరిగింది
- మాజీ ఎంపీ బి .వినోద్ కుమార్, బీఆర్ఎస్‌వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బాలరాజు యాదవ్, కిషోర్ కుమార్

హైదరాబాద్,నవంబర్ 18(నమస్తే ఉదయం): రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి పెరగడానికి కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడు. కాళేశ్వరం ప్రాజె క్టులో ఉన్న మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను వర్షాకాలంలో బాగా వానలు పడ్డప్పుడు కేసీఆర్ హాయం లోనూ వాడలేదు. ప్రాణహిత నీళ్లను వాడుకునే అవకాశాలను కాళేశ్వరం ప్రాజెక్టు కల్పిస్తోంది.

ఎల్లంపల్లి, మిడ్ మానేరు పంపింగ్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కాదా ? రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్

రైతులకు ధైర్యం ఇచ్చారు. తట్టెడు మన్ను తీయని రేవంత్ పండిన ధాన్యాన్ని తన ఖాతా లో వేసుకునే హక్కు లేదు. పంట విస్తీర్ణం భారీగా పెరగడమే ధాన్యం దిగుబడి పెరగడానికి కారణం. కేసీఆర్ తీసుకున్న రకరకాల రైతాంగ అనుకూల విధానాలు సాగు విస్తీర్ణం పెరగడానికి కారణం.

కేసీఆర్ కాళేశ్వరం కట్టిండు ..తమకు ఏనాడైనా నీళ్లు వస్తాయనే ధైర్యంతో రైతులు వ్యవసాయం పెంచారు. రేవంత్ రెడ్డి అనాలోచితంగా మాట్లాడుతున్నాడు. మూసీ కి నీళ్లు తెస్తానంటున్న రేవంత్ కాళేశ్వరం నీళ్ళే కదా తెచ్చేది?మల్లన్న సాగర్ కు కాళేశ్వరం నీళ్ళే కదా వచ్చేది? రేవంత్ రెడ్డి ..మేడిగడ్డ ,సుందిళ్ల ,అన్నారం బ్యారేజీలే కాదు కాళేశ్వరం అంటే.

1990 నుంచి 2014 వరకు క్రమంగా తగ్గిన వరి పంట విస్తీర్ణం 2014 తర్వాత ఎందుకు పెరిగింది? కేసీఆర్ రైతు అనుకూల పాలన వల్ల కాదా ? కేసీఆర్ తెచ్చిన రైతు బంధు వల్లనే రైతు లో విశ్వాసం పెరిగింది. రైతు బంధే రైతు లో ధైర్యాన్ని పెంచింది. యాభై యేండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ వ్యవసాయం లో వెనక బడ్డది. కేసీఆర్ పదేండ్ల పాలనలోనే రైతు బాగుపడ్డడు.

24 గంటల కరెంటు కేసీఆర్ ఇచ్చారు కనుకే ధాన్యం దిగుబడి పెరిగింది ..అది కొనసాగుతోంది. రైతు పండించిన పంటను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయడం కేసీఆర్ మొదలు పెట్టి రైతులో విశ్వాసం పెంచారు. గులాబీ జెండా వల్లే రైతుకు భరోసా ఇచ్చింది. మేడిగడ్డ బ్యారేజి ఇంత వర్షాకాలంలోనూ నిలబడ్డది.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటే కుంగిన మేడిగడ్డ పిల్లర్ ను ఇప్పటికే బాగు చేసే వాళ్ళం. బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ లు ఒక్కసారైనా మేడిగడ్డ రిపేర్ గురించి కేంద్ర పెద్దలను అడిగారా? బీఆర్ఎస్ ఎంపీలు పది మంది ని గెలిపిస్తే ఈ పరిస్థితి ఉండేది కాదు.

మంత్రి సీతక్క కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తా మంటున్నారు. సీతక్క ప్రజా పాలనా విజయోత్సవాలు జరుపుతామంటు న్నారు. ప్రజా వంచన వారోత్సవాలు జరుపుకోవాలి. లగచర్లలో గిరిజనులపై దౌర్జన్యాలు జరిగితే స్పందించని సీతక్క లేని గొప్పలు చెప్పుకుంటున్నారు. గ్యారంటీలు అమలు చేయనందుకు సీతక్క ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733